క్లుప్తంగా

విద్యార్థినికి అభినందనలు



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పాకాల: క్రీడల్లో ప్రతిభ చూపిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని సి.జ్యోత్స్నను ప్రిన్సిపాల్ మొహిద్దీన్‌బాషా అభినందించారు. చెన్నైలో జరిగిన అండర్–17 షెటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆమె రన్నర్‌గా నిలిచారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రిన్సిపాల్ సూచించారు. కోచ్ బాల, విద్యార్థిని తండ్రి వెంకటాద్రిని అభినందించారు.

దేశవాళీ పశువుల సంరక్షణకు నిధులు

తిరుపతి సిటీ: దేశవాళీ పశువుల సంరక్షణ కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) రూ.9 లక్షలు మంజూరు చేసినట్టు వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎ.రవి తెలిపారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పాడిపశువుల సంరక్షణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఇందులో భాగంగా పుంగనూరు బ్రీడ్ పశువుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

న్యాయ సలహా కేంద్రం తనిఖీ

తిరుపతి లీగల్: తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలోని న్యాయ సలహా కేంద్రాన్ని శనివారం తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వల్లపోలు కోటేశ్వరరావు తనిఖీ చేశారు. ఇక్కడ ప్రజలకు న్యాయ సమస్యలపై ఎలా అవగాహన కల్పిస్తున్నారని ఆరా తీశారు. బాధితులకు ఉచితంగా న్యాయ సలహాలు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఆర్డీఓ పరిపాలనాధికారి సయ్యద్ అహ్మద్, న్యాయవాదులు బాబు, మల్లీశ్వరి పాల్గొన్నారు.

కమిషనర్ హరితకు ఇస్కాన్ ప్రతినిధుల ఆహ్వానం



తిరుపతి కల్చరల్: ఇస్కాన్ మందిరంలో 7వ తేదీన నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు రావాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరితను ఇస్కాన్ ప్రతినిధులు ఆహ్వానం పలికారు. వారు శనివారం కమిషనర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇస్కాన్ కార్యదర్శి, పీఆర్వో లీలా పారాయణదాస్, ప్రతినిధులు పాల్గొన్నారు.

టీటీడీ స్థానికాలయాల్లో విశేష ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: టీటీడీ స్థానిక ఆలయాల్లో ఈనెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. 7వ తేదీన ఎస్వీ గోశాలలో గోకులాష్టమి నిర్వహిస్తారు. కోదండరామాలయంలో 9న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్లోత్సవం చేపడతారు. 10న గోవిందరాజస్వామి ఆలయంలో చిన్న వీధి ఉత్సవం, 11వ తేదీన పెద్ద వీధి ఉత్సవం జరుగనున్నాయి. 18వ తేదీన కపిలేశ్వరస్వామి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా వినాయక ఉత్సవం నిర్వహిస్తారు. 24 నుంచి 27వ తేదీ వరకు గోవిందరాజస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. 26 నుంచి 29వ తేదీ వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి తుడా: స్విమ్స్ వైరాలజీ విభాగంలో అసిస్టెంట్ తాత్కాలిక ప్రాతిపాదికన రీసెర్చ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని స్విమ్స్ రిజిస్ట్రార్ అపర్ణ బిట్ల తెలిపారు. దరఖాస్తులను నేరుగా లేదా స్పీడ్ పోస్ట్‌లో 15వ తేదీలోపు సమర్పించాలని సూచించారు. 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు స్విమ్స్ వెబ్‌సైట్ చూడాలని కోరారు.

వకుళమాతకు పట్టువస్త్రాల సమర్పణ



వకుళమాత ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న గుండాల గోపీనాథ్‌రెడ్డి

తిరుపతి రూరల్: శ్రావణమాసం మూడో శనివారాన్ని పురస్కరించుకుని వకుళమాతకు బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్‌స్వామీజీ పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

చక్రపాణి అనువాద పుస్తకావిష్కరణ

తిరుపతి సిటీ: మేకర్స్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ అనే సిరీస్‌తో కేంద్ర సాహిత్య అకాడమీ పలు భారతీయ భాషలకు చెందిన ప్రముఖ సాహితీవేత్తల చరిత్రలను పుస్తకాల రూపంలో ప్రచురించింది. తెలుగులో వెలగా వెంకటప్పయ్య రచించిన చక్రపాణి అనే పుస్తకాన్ని పద్మావతి మహిళా వర్సిటీ ఆంగ్ల శాఖకు చెందిన ఆచార్య హరిపద్మరాణిని ఆంగ్లంలోకి అనువదించారు. దాన్ని శనివారం వీసీ భారతి, రిజిస్ట్రార్ రజని ఆవిష్కరించారు. ఆమెను అభినందించారు.

ఆదర్శ పురుషుడు వైఎస్సార్

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత
- వాడవాడలా వైఎస్సార్‌కు ఘన నివాళి
- తండ్రి ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న జగన్
- 60 శాతం ప్రజలు మా వైపే
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



పేదలకు అన్నదానం చేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన, పార్టీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, ఎస్‌కె. బాబు

తిరుపతి మంగళం: సంక్షేమ పథకాలతో పాటు నీటి ప్రాజెక్టులు నిర్మించి రైతు బాంధవుడై ఆదర్శ పురుషుడుగా నిలిచిన మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. మహానేత వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతి తుడా సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కె.బాబు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ మునిరామిరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ మహానేత మనలను వీడి 14 ఏళ్లు అయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 60 శాతం మంది ప్రజలు జగనన్న పక్షానే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, అనుబంధ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతామూర్తి వైఎస్సార్

తిరుపతి సిటీ: మానవతామూర్తి వైఎస్సార్ అని ఎస్వీయూ వీసీ రాజారెడ్డి కొనియాడారు. ఎస్వీయూ పరిపాలనా భవనం వద్ద వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ ఎంప్లాయాస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీరెడ్డి, టీచింగ్ అసోసియేషన్ నాయకుడు రెడ్డి భాస్కర్‌రెడ్డి, విద్యార్థి విభాగం నేత ప్రేమ్‌కుమార్ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహిళా యూనివర్సిటీలో

పద్మావతి మహిళా యూనివర్సిటీలో మహానేత చిత్రపటానికి వీసీ భారతి, రిజిస్ట్రార్ రజని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

వెటర్నరీ వర్సిటీలో..

ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలో వైఎస్సార్ విగ్రహానికి రిజిస్ట్రార్ ఏ.రమణ, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనివర్సిటీ స్థాపనకు వైఎస్సార్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

యుగ పురుషుడు వైఎస్సార్

తిరుపతి తుడా: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ యుగ పురుషుడని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆయన శనివారం రష్ ఆసుపత్రిలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

తిరుపతి మంగళం: మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల గుండె చప్పుడుగా నిలిచిపోయారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం మారుతీనగర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధగా తిరుపతి ఎంపీ గురుమూర్తి తన కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతి కొర్లగుంటలోని వైఎస్సార్ మార్గ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ మహ్మద్‌కాసీమ్, అధ్యక్షుడు చిమట రమేష్, మార్కెట్ మునిరామిరెడ్డి, మార్కెట్ గురువారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బస్టాండ్‌లో..

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్ గ్యారేజ్ సమీపంలో వైఎస్.రాజశేఖరరెడ్డికి వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య నేతృత్వంలో నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి: కళాశాల దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి కనబరిచిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి యువతకు ఆదర్శమని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన శనివారం చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలం మల్లంగుంటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రగిరి టవర్‌క్లాక్ వద్ద వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ భోస్ చంద్రారెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం: మండలంలోని నెన్నూరు, నెమళ్లగుంటపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల ఇన్‌చార్జి గణపతి నాయుడు, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బాబుయాదవ్, నాయకులు సిద్ధమునిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, బాబు, భాస్కర్, కోటి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం, చిత్తూరు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దామలచెరువులో వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ లింగయ్య నాయుడు, నాయకులు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, బాబు, భాస్కర్‌నాయుడు, అన్నాబాబు, కళావతి, మధుబాబు, మునిరత్నంరెడ్డి, రుకేష్‌రెడ్డి, డాక్టర్ శివకుమార్, మోహన్, రఘుపతి, రహీం, ఖాజామస్తాన్, అల్తాఫ్, లోకేష్, పాల్గొన్నారు.



వైఎస్‌ఆర్‌కు నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చిన్నగొట్టిగల్లులో..

భాకరాపేట: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీపీ యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు చిన్నగొట్టిగల్లులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, డివిజన్ అధ్యక్షులు అక్బర్, ఉమామహేశ్వరరెడ్డి, గురుశంకర్, నాయకులు మహేంద్రరెడ్డి, సర్పంచ్‌లు సాకిరి భూపాల్, మనోహర్, శంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇడుపులపాయలో..



తిరుపతి మంగళం: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి శనివారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్సార్‌తో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతులయ్యారు. అనంతరం ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించి తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి భూమన కరుణాకరరెడ్డి వీడ్కోలు పలికారు.

పేదలకు అన్నదానం



తిరుపతి కల్చరల్: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బొమ్మగుంట రవి ఆధ్వర్యంలో శనివారం బొమ్మగుంట వీరభద్ర స్వామి ఆలయం వద్ద పేదలకు అన్నదానం చేశారు.

అనాథ పిల్లలు, పేదలకు అన్నదానం



తిరుపతి మంగళం: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళం సప్తగిరినగర్‌లో పంచాయతీ ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి, రణధీర్‌పురం పంచాయతీ పార్టీ అధ్యక్షుడు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. అలాగే మంగళం సర్కిల్లోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని అనాథ పిల్లలకు అన్నదానం చేశారు.

పేదలకు వస్త్రాలు, గొడుగుల వితరణ



అన్నదానం చేస్తున్న డాక్టర్ పీసీ.రాయులు

తిరుపతి కల్చరల్: సంక్షేమ పాలనతో ప్రజల గుండె ల్లో గూడు కట్టుకున్న చిరస్మరణీయుడు వైఎస్.రాజశేఖరరెడ్డి అని ఎన్‌ఆర్ఐ ఆంధ్రప్రదేశ్ సలహాదారుడు జ్ఞానేంద్రరెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్ కొనియాడారు. వైఎస్‌ఆర్ ప్రజా ప్రస్థానం సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. అలాగే పేదలకు వస్త్రాలు, గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళా నాయకురాళ్లు



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వీసీ రాజారెడ్డి, వైఎస్సార్ జిల్లా విద్యార్థి విభాగం నేతలు



నివాళులర్పిస్తున్న మహిళా వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్



వైఎస్సార్ ఎంప్లాయిస్, ఎస్ఎంఆర్, హాస్టల్ యూనియన్ నేతల నివాళి









వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎస్వీయూ టీచింగ్ అసోసియేషన్ నాయకులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, వైఎస్సార్‌మార్గ్‌లో కేతం జయచంద్రారెడ్డి, మల్లం రవిచంద్రారెడ్డి, పాకాలలో నేతల నివాళి

బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని గాదంకి పంచాయతీ గుడిశెట్టివారిపల్లికి బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ గుడి సీతమ్మ, ఎంపీటీసీ శ్యామల, నాయకులు శివకుమారి, హరినాథ్, గురుమూర్తి, గిరి తదితరులు తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఆయన రూ.35 లక్షలు కేటాయించారని వివరించారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ కుటుంబం అండగా ఉంటుందని హర్షిత్‌రెడ్డి తెలిపారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, నాయకులు హరిప్రసాద్‌రెడ్డి, శివప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి, నరసారెడ్డి, బాబు, రుశికేష్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

బాధలు వింటూ... భరోసా కల్పిస్తూ



గ్రామాల్లో పర్యటిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి శనివారం వేపకుప్పం పంచాయతీ కూనేపల్లిలో గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి వారి బాధలను వింటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులకు పథకాలు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతి నాయుడు, సుధాకర్‌రెడ్డి, సర్పంచులు హిమాల్‌రెడ్డి, గోవర్ధన్, నాయకులు దేవరాజులురెడ్డి, చెంగారెడ్డి, చంద్రబాబు, పుష్పకాంత్‌రెడ్డి, మురళి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీయూ వ్యవస్థాపక దినోత్సవం



ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న వీసీ రాజారెడ్డి, రిజిస్ట్రార్ హుస్సేన్ తదితరులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వీసీ రాజారెడ్డి, రిజిస్ట్రార్ హుస్సేన్, బోధన, బోధనేతర సంఘాల నేతలు



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీసీ రాజారెడ్డి, రిజిస్ట్రార్ హుస్సేన్ తదితరులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ 69వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలోని టంగుటూరి ప్రకాశం పంతులు, మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ తదితరుల విగ్రహాలకు వీసీ రాజారెడ్డి, రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు యూనివర్సిటీకి చేసిన సేవలను కొనియాడారు.

చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ పలకరింపు



పేరూరులో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడప గడపకూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం మూడోరోజు శనివారం కూడా కొనసాగింది. ఆమెకు పేరూరు పంచాయతీలోని ప్రతి గడపలోనూ ఘన స్వాగతం లభించింది. ఆమె ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పేరూరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపీటీసీ మూలం చంద్రమోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పరంధామరెడ్డి, వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షుడు చెంచుమోహన్ యాదవ్, పంచాయతీ అధ్యక్షుడు జానకిరామరెడ్డి పాల్గొన్నారు.


ట్రాఫిక్ నియమాలు పాటించాలి

తిరుపతి అర్బన్: ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని డీపీటీవో చెంగల్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం భద్రతా అంశాలపై డ్రైవర్లతో సమీక్షించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

తిరుచానూరు(చంద్రగిరి): కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి శనివారం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



రామచంద్రాపురంలో..



పుదిపట్లలో..



చంద్రగిరిలో..

రామచంద్రాపురం: మండలంలోని కుప్పంబాదూరులో పెళ్లి నిశ్చయమైన హేమలతకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని శనివారం పీహెచ్‌సీ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు నాదముని అందజేశారు.

తిరుపతి రూరల్: మండలం పుదిపట్ల పంచాయతీ అరుంధతిపురానికి చెందిన నూతన వధూవరులు మౌనిక, వినోద్‌కు ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు.

చంద్రగిరి: దోర్నకంబాలకు చెందిన మురళిరెడ్డి, జ్యోత్స్న, తొండవాడ పంచాయతీ అరుణకాలనీకి చెందిన భారతి, కార్తీక్, చంద్రగిరి పాతపేటకు చెందిన పవన్ కల్యాణ్, చందుప్రియకు వివాహం నిశ్చయమైంది. వారికి ఎమ్మెల్యే పంపిన పెళ్లి కానుకను శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు.